క్లుప్తంగా

ఎమ్మెల్యే సింహాద్రి పరామర్శ

శ్రీకాకుళం(ఘంటసాల): మండలంలోని శ్రీకాకుళం ఎంపీటీసీ ఆత్కూరి సీతారామరాజు సతీమణి ఉమాదేవి (50) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణించారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఉమాదేవి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట ఘంటసాల ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, జెడ్పీటీసీ తుమ్మల మురళీ, సచివాలయల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, స్థానిక నేతలు ఉన్నారు. ఉమాదేవి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను దానం చేశారు. విజయవాడ తాడిగడపకు చెందిన ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాల వారికి సమాచారం అందించగా వైద్యశాల సిబ్బంది శ్రీకాకుళం వచ్చి ఉమాదేవి నేత్రాలను సేకరించారు.

మజ్జిగ పంపిణీ

గూడూరు: గూడూరు జెడ్పీ ఉన్నత పాఠశాల 1981– 1982 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో గూడూరులో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాగంటి రమణ రాజు మాట్లాడుతూ పదవ తరగతి స్కూల్ టాపర్ మహ్మద్ కరీముల్లా మార్గదర్శకంలో గత కొన్ని సంవత్సరాలుగా పూర్వ విద్యార్థులంతా కలిసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు వస్తున్నామన్నారు. దీనిలో భాగంగా గూడూరు సెంటరులో వేసవి తాపానికి ఇబ్బంది పడుతున్న ప్రజానీకానికి మజ్జిగ పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అంగడాల శ్రీనివాసరావు, బిరుదుగడ్డ శంకరరావు, ఆకూరి వీరాస్వామి, ఆవుల వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు వేయాలి



చల్లపల్లి: ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సీఐ సీహెచ్ నాగ ప్రసాద్ కోరారు. శుక్రవారం సాయంత్రం చల్లపల్లి ఎస్ఐ సీహెచ్.చినబాబు ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన రహదారులపై ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహిస్తామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గ్రామాల్లో అదనపు బలగాలతో బందోబస్తు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి వద్ద ఓటింగ్ విధానం ప్రారంభం

మోపిదేవి: ఇంటివద్ద ఓటింగ్ విధానం ప్రారంభించినట్లు తహసీల్దార్ శ్రీ విద్య తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు, మంచంపై నుంచి లేవలేని వారి ఓట్లు ఈనెల 2 నుంచి 5వ తేదీ వరకు వారి ఇంటి వద్దనే పోలింగ్ అధికారులు ఓటింగ్ నమోదు చేయిస్తున్నట్లు తెలిపారు. మోపిదేవిలో పోలింగ్ కేంద్రాలు 111లో 1, 112లో 3, 114లో 3 మొత్తం ఏడుగురిని, కె.కొత్తపాలెంలో ఐదుగురు, మొత్తం 12 మందితో ఓటింగ్ చేయించినట్లు వివరించారు. మొబైల్ టీము, వీఆర్వో, బీఎల్‌వో, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మూడెకరాల గడ్డివామి దగ్ధం

దేవరకోట(ఘంటసాల): మండలంలోని దేవరకోట గ్రామంలో జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మూడు ఎకరాల గడ్డివామి దగ్ధమైంది. స్థానికులు అందించిన వివరాల మేరకు.. దేవరకోట గ్రామానికి చెందిన బోలెం శ్రీనాగ వేణుగోపాలరావుకు చెందిన మూడు ఎకరాల గడ్డివామి గురువారం అర్ధరాత్రి 12.30 సమయంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి అంటుకున్నాయి. దీంతో స్థానికులు మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. మొవ్వ ఫైర్ సిబ్బంది ఇంజిన్ సాయంతో మంటలు అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ.40 వేల ఆస్తినష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. ప్రమాద స్థలాన్ని వీఆర్వో నాగేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు.

వార్డుల్లో ఎన్నికల ప్రచారం



అవనిగడ్డ: సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ యువనేత, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు తనయుడు సింహాద్రి వికాస్ పిలుపు నిచ్చారు. స్థానిక పంచాయతీ పరిధిలోని 2వ వార్డులో సింహాద్రి వికాస్, ఎమ్మెల్యే కుమార్తెలు ఉజ్వల, నిశ్చల ఎన్నికల ప్రచారం చేశారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ అందరికీ అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, పార్టీ మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

7న మండల సమావేశం

మోపిదేవి: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 7వ తేదీ ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయ సభామందిరంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఎంపీపీ రావి దుర్గావాణి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో పాల్గొనే మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని సూచించారు.

బాబు పంతం..పింఛనర్లకు కష్టం

- రెండో రోజూ ఇబ్బందులు పడ్డ అవ్వా, తాతలు
- బ్యాంకుల వద్ద పింఛనుదారుల ఇక్కట్లు



కోడూరు యూనియన్ బ్యాంకులో పెన్షన్‌దారుల కష్టాలు

మచిలీపట్నంటౌన్: వైఎస్సార్ సామాజిక పింఛన్ల పంపిణీ బ్యాంకుల ద్వారా జరుగుతుండటంతో అవ్వా, తాతలకు రెండో రోజైన శుక్రవారం కూడా ఇబ్బందులు తప్పలేదు. వలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీకి చంద్రబాబు అండ్ కో అడ్డు చెప్పడంతో ఈ నెల పింఛన్లు కూడా ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ప్రభుత్వం బ్యాంకుల ద్వారా పంపిణీ చేయాలని సూచించింది. లబ్ధిదారుల పింఛను సొమ్మును వారి ఖాతాల్లో జమ చేశారు. పింఛనుదారులు నగరంలో వారి నివాసాలకు రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్యాంకులకు వెళుతున్నారు. తీరా వెళ్లాక ఖాతాలు వాడుకలో లేకపోవటంతో అప్‌డేట్ చేయాలంటూ బ్యాంకర్లు మూడు, నాలుగు రోజుల తర్వాత రావాలని సూచిస్తున్నారు. నగరంలో 13,840 మంది పింఛనుదారులకు బ్యాంకు ఖాతాల్లో నగదును జమ చేశారు. చంద్రబాబు అండ్ కో పుణ్యమా అని ప్రస్తుతం తాము మండుటెండలో వడగాలిలో రోడ్డెక్కాల్సి వచ్చిందని వృద్ధులు వాపోతున్నారు.

మోపిదేవి: ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటివద్దకు తెల్లవారుజామున పింఛన్ అందుకునే తాము చంద్రబాబు పుణ్యమా అని బ్యాంకుల ఎదుట ఉదయం 8 గంటల నుంచే పడిగాపులు కాయాల్సి వస్తోందని పలువురు పింఛన్‌దారులు ఆవేదన వ్యక్తం చేశారు. మోపిదేవి ఎస్‌బీఐలో ఖాతా ఉండటంతో పింఛన్ సొమ్ముకోసం లబ్ధిదారులు ఎండల్లో నానా అవస్థలు పడి బ్యాంకు ముందు ఎదురు చూస్తున్నారు. సీఎం జగనన్న ఇంటివద్దకే వలంటీర్ల ద్వారా పింఛన్ తెచ్చి అవ్వాతాతల జీవితాలను మెరుగుపర్చుతుంటే చంద్రబాబు నాయుడు అదే అవ్వాతాతల ఎంత హీనంగా చూస్తున్నాడోనని దుయ్యబట్టారు. దీనికి సమాధానం మే 13 ఎన్నికల ఫలితాల్లో తప్పకుండా చూస్తారని హెచ్చరిస్తున్నారు.

కోడూరు: చంద్రబాబు అండ్ కో కుట్ర రాజకీయాల కోసం రెండు రోజుల కూడా పింఛన్ దారులకు కష్టాలు తప్పలేదు. మే నెలకు సంబంధించిన పెన్షన్‌ను బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంతో ఆ నగదును తీసుకొనేందుకు లబ్ధిదారులు శుక్రవారం కూడా బ్యాంకులు, ప్రైవేటు కస్టమర్ పాయింట్ల వద్ద బారులు తీరారు. పింఛన్ నగదు కోసం ఐదేళ్ల నుంచి ఏవిధమైన ఇబ్బందులు పడలేదని, కానీ చంద్రబాబు కుట్రపూరిత ఆలోచనతో తమకు ఇన్ని కష్టాలు వచ్చి పడ్డాయని వృద్ధులు అసహనం వ్యక్తం చేశారు. మండుటెండలో పలువురు వృద్ధులు కర్రల సహాయంతో రహదారిపై వెళ్తూ కనిపించారు.

చంద్రబాబుకు బుద్ధి చెబుతాం..



మా ఇంటికే వలంటీర్ వచ్చి పింఛను ఇవ్వడాన్ని అడ్డుకున్న చంద్రబాబునాయుడుకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతాను. వృద్ధులమనే కనికరం లేకుండా ఎండలో బ్యాంకులకు వచ్చేలా చేశాడు. ఎండలో వచ్చి పింఛను తీసుకునేందుకు ఇబ్బందులు పడుతుంటే చంద్రబాబు ఆనందపడుతున్నాడని, బాబును ఓడించి ఇంటికి పంపుతాం.

–టి.రంగనాయకమ్మ, మగ్గాల కాలనీ

రాజకీయం కోసం బాధ పెడతారా..



80 ఏళ్ల వయస్సులో మాకు బ్యాంకు ఖాతాలు ఎందుకు. వాళ్ల రాజకీయం కోసం వృద్ధులను బాధలు పెట్టడం ఎంత వరకు మంచిది. ఈలా ప్రవర్తిస్తే ఎవరైన ఓట్లు వేస్తారా. హాయిగా ఐదేళ్లు బయటకు రాకుండా పింఛన్లు తీసుకుంటున్నాం. ఇప్పుడు మా జీవితాలను ఎండలో ఈలా రోడ్డుపాలు చేశారు.

–బి.వెంకమ్మ, బంటుమిల్లి

మేలు చేసిన ప్రభుత్వానికి పట్టం కట్టండి

వైఎస్సార్ సీపీ బందరు ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖరరావు

కోడూరు: అర్హతే ప్రామాణికంగా పేద కుటుంబాలకు మేలు చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ బందరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మాచవరం గ్రామంలో చంద్రశేఖరరావు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వేకువజామున 7 గంటల నుంచే ప్రచారాన్ని ప్రారంభించి, ఉపాధి కూలీలతో మమేకమవుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మన కళ్లెదుటే బాగుపడిన పాఠశాలలు, కొత్తగా నిర్మించిన సచివాలయ భవనాలు, ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటర్లు మన ప్రాంత అభివృద్ధికి నిదర్శంగా నిలుస్తున్నాయని చంద్రశేఖరరావు అన్నారు. దివిసీమ రైతాంగానికి ఉపయోగపడేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని 22ఏ నిషేధిత భూముల సమస్యను పరిష్కరించి, అన్నదాతలకు తమ భూములపై సర్వ హక్కులు కల్పించారన్నారు. పల్లె ముంగిటకే కార్పొరేట్ తరహా వైద్యాన్ని అందించిన ఘనత కూడా వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 104,108, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వంటి వాహన సేవలతో పాటు ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్యసేవలను గ్రామాల్లో అందించినట్లు చెప్పారు.

రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపైనే వేయండి..

తన తండ్రి సింహాద్రి సత్యన్నారాయణ దివిసీమ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, తాను కూడా అదే విధంగా పని చేస్తానని చంద్రశేఖర రావు అన్నారు. తీరప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం, కరకట్ట పటిష్టత, వారధుల నిర్మాణానికి తనశక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఎంపీగా తనతో పాటు ఎమ్మెల్యేగా సింహాద్రి రమేష్‌బాబును గెలిపించాలని కోరారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీ సమకూర్చాలన్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. పార్టీ మండల, గ్రామ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంగా గెలిపించుకుందాం

ప్రజాదీవెన కార్యక్రమంలో జెడ్పీచైర్‌పర్సన్ ఉప్పాల హారిక



పెడన మండలం కోటవానిపాలెంలో ఓట్లను అభ్యర్థిస్తున్న ఉప్పాల హారిక

పెడన: నిరుపేదల పక్షపాతి, సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ మనమంతా సీఎంగా గెలిపించుకుందామని, అందుకు మీరంతా రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని వైఎస్సార్ సీపీ పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రమేష్ (రాము) భార్య, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని నందమూరు పంచాయతీలోని కోటవానిపాలెం, పెద నందమూరు, చిననందమూరు గ్రామాల్లో గడప గడపకు తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల కష్టాలు తెలిసిన వ్యక్తిగా, సామాజిక బాధ్యత గుర్తించి సమన్యాయం చేస్తూ పరిపాలన చేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. ఆయనతోనే మన రాష్ట్రంలోని పేదలు ఆర్థికాభివృద్ధి సాధించగలరని స్పష్టం చేశారు. డ్వాక్రా రుణ మాఫీ కొనసాగిస్తామని చెప్పారని, ఇన్ని చేస్తున్న జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడిన మన జగనన్నను సీఎంగా మళ్లీ గెలిపించి సుపరిపాలన అందుకుందామన్నారు. నా భర్త రాముకు ఒక ఓటు, ఎంపీ అభ్యర్థిగా ఉన్న సింహాద్రి చంద్రశేఖరరావుకు మరోక ఓటు వేయాలని ఆకాంక్షించారు. ఈ రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తుకే వేయాలని తెలిపారు. పెడన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గరికపాటి వెంకటరామానాయుడు, ఎంపీపీ రాజులపాటి వాణి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాము సోదరి అనురాధ ప్రచారం

వైఎస్సార్ సీపీ పెడన ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రమేష్ (రాము) సోదరి అనురాధ శుక్రవారం మండల పరిధిలోని నందిగామ గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి రామును, ఎంపీ అభ్యర్థి చంద్రశేఖరరావులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కూడూరు సర్పంచి కాగిత విజయలక్ష్మి, పార్టీ నాయకులు పామర్తి సుబ్రమణ్యం, యర్రంశెట్టి మహాలక్ష్మయ్య, ఎంపీటీసీ బొడ్డు గురున్నాథం, బొడ్డు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పేర్ని కిట్టు రోడ్ షోకు అపూర్వ ఆదరణ



18వ డివిజన్‌లో గుమ్మడికాయతో పేర్ని కిట్టుకు దిష్టి తీస్తున్న మహిళ

మచిలీపట్నం టౌన్: తన అయిదేళ్ల పరిపాలనలో మీ కుటుంబానికి మేలు జరిగితేనే ఓటేయమని అడిగిన దమ్మున్న ముఖ్యమంత్రి దేశం మొత్తం మీద వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని వైఎస్సార్ సీపీ మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. పేర్ని కిట్టు శుక్రవారం నగరంలోని 10 డివిజన్‌లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. ఆయా డివిజన్లలో రోడ్‌షో ద్వారా వచ్చిన పేర్ని కిట్టుకు మహిళలు మంగళహారతులు ఇచ్చి గుమ్మడికాయలతో దిష్టి తీసి గజమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. రోడ్‌షోలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. 19వ డివిజన్‌లో పార్టీ ఇన్‌చార్జ్ బూరగ రామారావు నివాసం నుంచి ప్రారంభమైన రోడ్‌షో 18, 17, 16, 20 డివిజన్ల నుంచి రోడ్‌షో సాగింది. రోడ్‌షోలో పాల్గొన్న పేర్ని కిట్టుకు మార్గమధ్యంలో ఆపి మహిళలు హారతులు ఇచ్చారు. గత 58 నెలల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు పేర్ని కిట్టు వివరించారు. ప్రచార వాహనంపై నుంచి ప్రజలకు నమస్కరిస్తూ ముందుకు సాగారు. పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో చంద్రబాబు రుణమాఫీ విషయంలో ప్రజలకు ఎన్నో మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకుని తరువాత చేతులెత్తేశారన్నారు. ఇప్పుడు అమలు సాధ్యం కాని పథకాలను ప్రకటిస్తూ మరోసారి మోసం చేసేందుకు తెరలేపారన్నారు. చెప్పిన మాట తప్పకుండా పాలన సాగించే సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకునేందుకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి తనను, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తొలుత గుప్తాసెంటరులోని భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పాత రైల్వేస్టేషన్ సెంటరులో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పేర్ని కిట్టు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ రోడ్‌షోలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


సంక్షేమ పాలన కొనసాగించాలి



కొత్తమాజేరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కుమార్తె సహజ

కొత్తమాజేరు(చల్లపల్లి): రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సారథ్యంలో సాగుతున్న సంక్షేమ పాలన కొనసాగించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కుమార్తెలు సహజ, ఉజ్వల, నిశ్చల కోరారు. శుక్రవారం రాత్రి కొత్తమాజేరులో అవనిగడ్డ నియోజకవర్గ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కుమార్తెలు సహజ, ఉజ్వల, నిశ్చల, ఎమ్మెల్యే అల్లుళ్లు, వారి కుటుంబ సభ్యులు కలిసి గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హెచ్ఐవీ రోగులకు నేత్ర శస్త్రచికిత్సలు



మచిలీపట్నంటౌన్: నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో హెచ్ఐవీ రోగులకు నేత్ర శస్త్రచికిత్సలు చేశారు. ఆసుపత్రిలోని నేత్ర వైద్యవిభాగంలో హెచ్ఐవీ రోగులకు నేత్ర శస్త్రచికిత్సలు చేయటం లేదు. దీంతో వారు వేలాది రూపాయలు వెచ్చించి బయట ఆసుపత్రుల్లో శస్త్రచికిత్సలు చేయించుకోవాల్సి వచ్చేది. అయితే నేత్ర వైద్యవిభాగాధిపతి అసోసియేట్ ప్రొఫెసర్ జి.భానుమూర్తి హెచ్ఐవీ సోకిన ఐదుగురు రోగులకు నేత్ర శస్త్రచికిత్సలు చేశారు. వీరందరికీ శస్త్రచికిత్సలు పూర్తి కావటంతో శుక్రవారం డిశ్చార్జ్ చేశారు. అసోసియేట్ ప్రొఫెసర్ భానుమూర్తితో పాటు తన వైద్య బృందం ఈ శస్త్రచికిత్సలకు సహకారం అందించారు. ప్రభుత్వాసుపత్రిలో ఇకపై నిర్వహించనున్న నేత్ర శస్త్రచికిత్సలను హెచ్ఐవీ రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్‌కుమార్ కోరారు.

ప్రజల గుండెల్లో నిలిచిన సీఎం జగనన్న



రోడ్ షోలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

బంటుమిల్లి: నవరత్నాల పథకాలను అర్హులైన అందరికి అందించి ప్రజల హృదయాల్లో నిలిచిన ముఖ్యమంత్రి మన జగనన్న ఒక్కరే అని పెడన నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రమేష్ (రాము) అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం విజయీభవ యాత్రలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ద్విచక్రవాహనాలతో పెద్ద ఎత్తున వెంటరాగా రోడ్డు షో నిర్వహించారు. కంచడం గ్రామం నుంచి బయలు దేరిన రోడ్డు షో బర్రిపాడు, ముంజులూరు, అర్తమూరు, మణిమేశ్వరం, కొర్లపాడు, నారాయణపురం, మల్లేశ్వరం, నాగేశ్వరరావుపేట, బంటుమిల్లి, పెందురు గ్రామాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా గ్రామాల్లో రాముతోపాటు మచిలీపట్నము పార్లమెంటు అభ్యర్థి డాక్టరు సింహాద్రి చంద్రశేఖరరావు పాల్గొని ప్రజలను ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ వి.చినబాబు, జెడ్పీటీసీ ఎం. వెంకటరమణ, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు టి.శ్రీనివాసరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ పి.బాబూరావు, వైస్ ఎంపీపీ ఓ.చిన్నారిబాబు, సర్పంచ్‌లు, బొర్రా రమేష్, బండారు చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ జి.శేషగిరి, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.మహేష్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అభిమానులు రాము, చంద్రశేఖరరావులను ఘనంగా సత్కరించారు. పలు గ్రామాలో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



ముస్లింలకు కరపత్రాలు అందించి ప్రచారం నిర్వహిస్తున్న సదురుద్దీన్ ఖురేషి

మచిలీపట్నంటౌన్: నగరంలోని పలు డివిజన్లలో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. నగరంలోని 43వ డివిజన్‌లో మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావులకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండీ సదురుద్దీన్‌ఖురేషి ఆధ్వర్యంలో మసీదుల బయట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రార్థనలు ముగించుకుని బయటకు వచ్చిన ముస్లింలకు కరపత్రాలు అందించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ముస్లింలకు జరిగిన మేలులు వివరించారు. మతతత్వ బీజేపీతో పొత్తు పెట్టుకున్న టీడీపీ, జనసేన పార్టీలకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. జామియా మసీదు వద్ద కూడా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ షేక్ అచ్చెబా ఆధ్వర్యంలో ముస్లింలకు జగన్ ప్రభుత్వం అందించిన పథకాలను వివరించారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకుని మేలులు పొందాలని అలా కాకుండా బీజేపీ తో పొత్తు పెట్టుకున్న టీడీపీ, జనసేన కు ఓటు వేస్తే ముస్లింలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని వివరించారు.

కూటమి నేతల బూటకపు హామీలు నమ్మరు



ఏటిమొగ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సింహాద్రి వైఎస్సార్‌సీపీ నాయకులు

ఏటిమొగ(నాగాయలంక): కూటమి నేతల బూటకపు హామీలను ప్రజలు ఎట్టి పరిస్థితిలోనూ పట్టించుకోరని, చంద్రబాబు ఎల్లకాలం సామాన్యులను మోసం చేయలేరని వైఎస్సార్ సీపీ అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మండిపడ్డారు. నాగాయలంక మండలంలోని ఏటిమొగలో శుక్రవారం సాయంత్రం పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలతో కలసి రమేష్‌బాబు విస్తృత ఎన్నికల ప్రచారం చేశారు. 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అవనిగడ్డ అసెంబ్లీకి తనను, బందరు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. నాగాయలంకలో పార్టీ మండల అధ్యక్షుడు భోగాది శేషగిరిరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మద్ది వెంకటనారాయణ (చిన్నారి), బీసాబత్తుని ప్రసాద్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చెన్ను రంగారావు, సాయిబాబు, బీమా బాబూరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకే ముస్లింల మద్దతు



తమ మద్దతు వైఎస్సార్ సీపీకే అంటున్న చినగుడుమోటు గ్రామ ముస్లింలు

కోడూరు: వైఎస్సార్ సీపీకే తమ ఓటు వేస్తామని ముస్లింలు స్పష్టం చేశారు. దివిసీమలో ముస్లిం గ్రామమైన చినగుడుమోటు గ్రామంలో పార్టీ శ్రేణులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడినప్పటికీ సరైన ఎజెండా లేదని, బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై చిన్న చూపు చూస్తుందని గ్రామానికి చెందిన పలువురు ముస్లింలు బహాటంగానే వాపోయారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ముస్లింలకు పెద్దపీట వేశారని, కులమతాలకు సంబంధం లేకుండా ఇంటి వద్దేకు సంక్షేమ పథకాలను అమలు చేశారని ముస్లింలు నాయకులు వద్ద తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పార్టీ నేతలు సైతం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మంచిని గడప గడప వద్ద వివరించి, ఎమ్మెల్యేగా సింహాద్రి రమేష్‌బాబు, ఎంపీగా సింహాద్రి చంద్రశేఖర రావును గెలిపించాలని కోరారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. పార్టీ జిల్లా ఎస్సీసెల్ కన్వీనర్ గుర్రం బసవయ్య, ముస్లిం నేతలు షేక్ ఆదాం, ఇబ్రహీం, సుభాని, సులేమాన్, అబ్దుల్ ఖద్దుస్, మగ్బుల్ బాషా, ఖాజావలి, నేతలు చిట్టిప్రోలు విజయభాస్కరరావు, బడే సూర్యన్నారాయణ, దాసరి నాగత్రాసు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిక



ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన యువకులు

పాగోలు(చల్లపల్లి): మేనిఫెస్టోలో ప్రతి హామీ అమలు చేసే సత్తా సీఎం వైఎస్ జగన్‌కే ఉందని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం రాత్రి పాగోలు ఎస్సీ కాలనీలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు ఏనాడూ మేనిఫెస్టో అమలు చేయలేదన్నారు. జగన్ నొక్కే బటన్లతో రాష్ట్రం శ్రీలంక అవుతుందన్న చంద్రబాబు తాను నొక్కే బటన్లతో రాష్ట్రం సింగపూర్ అవుతుందని చెప్పటం హాస్యాస్పదం అన్నారు. ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేయాలని కోరారు. యువకులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. జెడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, సర్పంచ్ తోట శ్రీనివాసరావు, పాగోలు సాయి, అయ్యంకి నాగబ్రహ్మచారి, చిలుమూరి సుధీర్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం



గూడూరు: రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని గూడూరు ఎంపీపీ సంగా మధుసూధనరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్‌రంగబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సర్పంచి లింగం సులోచనారాణి, కేడీసీసీబీ డైరెక్టర్ మోటేపల్లి రత్నారావు, పార్టీ నాయకులు గొరిపర్తి రవికుమార్, వీరంకి సుబ్రహ్మణ్యం, యూసుఫ్ ఖాన్, బత్తిన త్రినాధ్, మాగంటి నాగరాజు, లింగం విజయ్, తలుపుల ఫణి పాల్గొన్నారు.

నేడు రోడ్ షో

అవనిగడ్డ: ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు శనివారం అవనిగడ్డ నుంచి కోడూరు మండలంలోని ఊటగుండం వరకూ రోడ్ షో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు అవనిగడ్డ పార్టీ కార్యాలయం నుంచి కొత్తపేట, రామచంద్రపురం, దక్షిణ చిరువోలులంక మీదుగా మాచవరం వి.కొత్తపాలెం, విశ్వనాథపల్లి, నారేపాలెం, పిట్టల్లంక,సాలెంపాలెం,ఉల్లిపాలెం,దింటిమెరక, ఇరాలి, ఊటగుండం, పాలకాయతిప్ప వరకూ సాగుతుంది.